శాంతభద్రతలపై ప్రత్యేక దృష్టి

ఆసిఫాబాద్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరిస్తున్న సతీశ్

ఆసిఫాబాద్,ఫిబ్రవరి7 : శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టిసారిస్తానని ఎస్‌హెచ్‌వో సతీశ్ అన్నారు. కొత్తగా ఆసిఫాబాద్ ఎస్‌హెచ్‌వోగా బుధవారం బాధ్యతలను స్వీకరించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టడుతామన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్‌హెచ్‌వో రాజు మల్టీజోన్-1లో రిపోర్ట్ చేశారు.

గ్రామ కమిటీ ఎన్నిక

దహెగాం, ఫిబ్రవరి7 : దహెగాం ఆరె సంక్షేమ సంఘం గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చప్పిడ తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా పాలె ఊశన్న, ప్రధాన కార్యదర్శిగా బుడిపల్లి ప్రకాశ్, ఉపాధ్యక్షులుగా సామెర మల్లేశ్, ఎల్కరి ప్రశాంత్, కోశాధికారిగా తుమ్మిడ సత్యనారాయణ, ప్రచార కార్యదర్శులుగా తుమ్మిడ సురేశ్, ఎల్కరి శ్రీనివాస్, కార్యదర్శులుగా ఎల్కరి తిరుపతి,పుల్గం శంకర్, నికాడి మల్లేశ్, నికాడి వెంకన్న, ఎల్కరి బాబాజీ, చప్పిడ సంజీవ్, చౌదరి దామోదర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు తుమ్మిడ నారాయణ, జిల్లా, తాలుక నాయకులు బక్కయ్య, అల్గం మల్లేశ్, పుల్గం నారాయణ పాల్గొన్నారు.

కోడి పందేలు ఆడుతున్న 15 మందిపై కేసు

బెజ్జూర్, ఫిబ్రవరి 7: మండలంలోని సలుగుపల్లి గ్రామశివారు ప్రాంతంలో బుధవారం కోడి పందేలు ఆడుతున్న 15 మందిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. కోడి పందేలు జరుగుతున్నట్లు అందిన పక్కా సమాచారంతో దాడి చేయగా 15 మందితో పాటు 5 బైక్‌లు, 41,750 నగదు, 11 సెల్‌ఫోన్‌లు, 4 పందెం కోళ్లు, 10 కత్తులు లభించినట్లు ఆయన తెలిపారు. 15 మందితో పాటు కోళ్లు, కత్తులు, బైక్‌లు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ సందీప్‌కుమార్, పీసీలు మధు, రమేశ్, సంజీవ్, స్పెషల్ పార్టీ పోలీసులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పరిశుభ్రత అందరి బాధ్యత

- ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి

కెరమెరి, ఫిబ్రవరి 7: గ్రామాల్లో పారిశుధ్యం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి అన్నారు. బుధవారం మండలంలోని ఝరిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి సువర్ణలత ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురుగు కాల్వలు, కార్యాలయం పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదరాన్ని తొలగించి శుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుతూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు దరి చేరవని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహ్మద్ వాజీద్, మాజీ సర్పంచ్ కుమ్రం నాణేశ్వర్, నాయకులు పెందోర్ జల్పత్‌రావ్, షేక్ మూస, వాడై దసరాం, సయ్యద్ అయ్యూబ్, సిడాం కన్నీరాం, మహిబూబ్ తదితరులు ఉన్నారు.

- దహెగాంలో..

దహెగాం,ఫిబ్రవరి7 : మండలంలోని పలు గ్రామపంచాయితీల్లో బుధవారం ప్రత్యేక పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ నెల 7 నుంచి 14వరకు ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలనే ఆదేశాలతో పనులు చేపట్టినట్లు ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. ప్రత్యేకాధికారులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామాల్లో పారిశుధ్య పనులతోపాటు తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ ఇతరత్ర పనులను చేపడుతున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

రెబ్బెన, ఫిబ్రవరి 7: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రెబ్బెన ప్రత్యేకాధికారి ప్రభాకర్, ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్‌లు అన్నారు. మండలంలోని రెబ్బెన, కొండపల్లి గ్రామ పంచాయతీల్లో బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ర్యాలీ తీసి గ్రామస్తులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పెసరి మధునయ్య, రఘుపతి, పంచాయతీ కార్యదర్శి రవీందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, నాయకులు మోడెం సుదర్శన్‌గౌడ్, మోడెం చిరంజివిగౌడ్, బోమ్మినేని శ్రీధర్, అన్నపూర్ణ మురళీగౌడ్ లతో పాటు పలువురు ఉన్నారు.

- కౌటాల మండలంలో..

కౌటాల, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో బుధవారం ప్రత్యేక అధికారి డీఆర్డీవో సురేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు డీఆర్డీవో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, ఎంపీడీవో నస్రుల్ల ఖాన్‌తో కలిసి పంచాయతీ కార్యాలయం నుంచి జడ్పీహెచ్ఎస్, బస్టాండ్, ప్రధాన రోడ్లను ఆయన పరిశీలించారు. ఎక్కడ కూడా మురుగు నీరు నిల్వకుండా చూడాలని, చెత్త చెదారం ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీవో మౌనిక, ఎంపీటీసీ బసార్కర్ శిరీష, మాజీ సర్పంచ్ మౌనిష్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు నయీం అహ్మెద్, బీఆర్ఎస్ నాయకులు డబ్బా బాపు, రవీందర గౌడ్, గట్టయ్య, బీజేపీ నాయకులు బండి రాజేందర్ గౌడ్, మిథున్ కవిరాజ్, బాబురావు ఉన్నారు.

- గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 7: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చింతగూడ, కోయవాగు గ్రామాల ప్రత్యేకాధికారి, తహసీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను చేపట్టారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు రోడ్లను శుభ్రం చేశాసి, గుంతలు పూడ్చి ఆయా ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను తొలగించారు. పారిశుధ్య పనులను ప్రత్యేకాధికారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. అనంతరం ప్రత్యేకాధిరిని మాజీ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్, గ్రామపంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీశ్, నాయకులు, గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. అదే విధంగా చింతగూడ కోయవాగు గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలనికోరుతూ గ్రామస్తుడు జాడి దీపక్ కోయవాగు గ్రామ కార్యదర్శి సుస్మిత, ప్రత్యేకాధికారి కిరణ్‌లకు వినతి పత్రం అందజేశారు.

- పెంచికల్ మండలంలో..

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 7: మండలంలోని 12 గ్రామపంచాయతీలో కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించినట్లు ఎంపీవో గంగాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన వీధులను శుభ్రం చేసి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సాజీద్, ఎంపీటీసీ రాజన్న, నాయకులు సముద్రాల రాజన్న, భాస్కర్ ,నాగేశ్ ,మధుకర్ ఆయా గ్రామ పంచాయతీల మాజీ సర్పంచులు, అంగన్‌వాడీ టీచర్లు అశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: ఝరిలో ర్యాలీ తీస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అయినంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

రెబ్బెనలో ర్యాలీ తీస్తున్న అధికారులు, నాయకులు

మద్యపానాన్ని నిషేధించాలని ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్‌కు వినతిప్రతం అందజేస్తున్న గ్రామస్తుడు

షీటీం పై విద్యార్థులకు అవగాహన

వాంకిడి: విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న వాంకిడి సీఐ శ్రీనివాస్

వాంకిడి, ఫిబ్రవరి7 : షీటీం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బెండార డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాంకిడి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ, బయట ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, లేక 8712670564కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సారించాలన్నారు. క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కనకయ్య, షీటీం ఇన్‌చార్జి సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

మూత్రశాలలకు నీళ్లెప్పుడో..?

కౌటాల బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళల మూత్రశాల

ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలో ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నిర్మించారు. కానీ ప్రయాణికులకు ప్రత్యేక అవసరాలైనా మరుగుదొడ్లు, మూత్రశాలల సౌకర్యం కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. బస్టాండ్ నిర్మించినప్పుడు నిర్మించిన మహిళల మరుగుదొడ్లు, మూత్రశాలలు కూలిపోయే స్థితికి వచ్చాయి. వాటికి ఇప్పటికీ ఒక చుక్క నీరు లేక, నిర్వహణ లేక అధ్వాన్నంగా మారాయి. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు కనీస సౌకర్యాలైనా తాగునీరు, మల మూత్రశాలలకు నీరు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– కౌటాల,ఫిబ్రవరి 7

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 7: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి జయంతిని జై భీమ్ సేన ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు జాడీ వినోద్, గౌరవఅధ్యక్షుడు అశోక్ జాడే, నాయకులు దుర్గం సుధాకర్, చరణ్‌దాస్ మసాడే, జాడి కృష్ణాజీ, పెం టయ్య, సాంబయ్య, అజిత్ అనిల్ దుర్గే తదితరులు పాల్గొన్నారు.

- జైనూర్‌లో..

జైనూర్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో త్యాగమూర్తి మాత రమాబాయి భీంరావు అంబేద్కర్ 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం వారు మాట్లాడారు. మాత రమాబాయి డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ వారు కులమత భేదాలు లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిం పిన మహా త్యాగమూర్తి మాత రమాబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్క ర్ అసోసియేషన్ నాయకులు కాంబ్లే అన్నారావు, యూ త్ అధ్యక్షుడు సొన్ కాంబ్లే సిద్ధార్థ్ ఉపాధ్యక్షుడు కంబ్లే సత్యవాన్, కార్యదర్శి వాగ్మమారే ఘట్నాకర్, సభ్యులు గైక్వా డ సతీశ్, బుతాలే కిరణ్, నాగోరావ్,కాంబ్లే భవుసహెబ్, డిగాంబర్ వాగ్మరే, దిలీప్ కాటే, అమోల్ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్‌కు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జై భీమ్‌సేన నాయకులు

జైనూర్‌లో..

సంస్థ పురోభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలి

- బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూ జీఎం మచ్చగిరి నరేందర్

రెబ్బెన, ఫిబ్రవరి 7: సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సింగరేణి సంస్థ పురోభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేందర్, ప్రాజెక్టు అధికారి నాయిని ఉమా కాంత్‌లు స్పష్టం చేశారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీలో బుధవారం సింగరేణి సంస్థ సాధించిన ప్రగతి, భవిషత్తు కార్యాచరణ, ఉద్యోగులు, యంత్రాల వినియోగం, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పనితీరుపై గుణాంకాలను ఉదయం షిఫ్ట్, రెండో షిఫ్ట్ ఉద్యోగులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ పురోభివృద్ధి కోసం ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకొని నోట్ చేశారు. డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు, ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ,ఉద్యోగులు పాల్గొన్నారు.

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్న ఏరియా ఎస్‌వోటూ జీఎం

సోలార్ లైట్ల ఏర్పాటు

రెబ్బెన, ఫిబ్రవరి 7: గోలేటి గ్రామ పంచాయతీలోని సోనాపూర్, కోలాం గూడ గ్రామాల్లో బుధవారం నాలుగు సోలార్ లైట్లు ఏర్పాటు చేసినట్లు గోలేటి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ బుధవారం ఆయా గ్రామాల్లో పర్యటించగా సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయగా వెంటనే లైట్లు ఏర్పాటు చేశారన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

దహెగాం, ఫిబ్రవరి7 : మండలంలోని బీబ్రా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పుప్పాల ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాక అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రణాళికతో చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తన తల్లి పుప్పాల మల్లక్క జ్ఞాపకార్థం ట్రస్టును స్థాపించి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుర్షీత్‌బేగం, ఉపాధ్యాయులు నోముల చెవంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బండ కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కార్‌తోనే గ్రామాల అభివృద్ధి

తిర్యాణి, ఫిబ్రవరి 7: కేసీఆర్ సర్కార్ హయాంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాయని పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కన్నెపల్లి కమ్యూనిటీ హాలులో ఇటీవల సర్పంచ్‌గా విధులు నిర్వహించి గ్రామ ప్రజలకు సేవలం దించి పదవీ విరమణ పొందిన సర్పంచ్ వెడ్మ మమత,వార్డు సభ్యులను గ్రామ స్తులతో కలిసి పూలమాల లు, శాలువా లతో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భారతి, మాజీ జడ్పీటీసీ వెడ్మ కమల,పరిసర గ్రామా ల్లోని పటేళ్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమ్మక్క సందడి

రెబ్బెన, ఫిబ్రవరి 7: మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో బుధవారం సమ్మక్క సందడి నెలకొంది. గ్రామాల్లో గల దుకాణాల వద్ద ఉదయం నుంచి భక్తులు సమ్మక్క తల్లికి నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సమ్మక్కకు మేకలు, కోళ్లు మొక్కి ఇండ్ల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇరుగు పొరుగు వారిని పిలిచి విందు ఏర్పాటు చేశారు. ఇండ్ల వద్ద మొక్కులు చెల్లించుకొని మేడారం వెళ్లి సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటామని భక్తులు పేర్కొంటున్నారు. గోలేటిలో జరిగిన కార్యక్రమానికి ఇందిరానగర్ శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహాంకాళి ఆలయ అర్చకుడు దేవర వినోద్ హాజరై భక్తులకు దీవెనలు అందించారు.

పారామెడికల్ ఇంటర్వ్యూలను పరిశీలించాలి

అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేస్తున్న పారా మెడికల్ అభ్యర్థులు

ఆసిఫాబాద్,ఫిబ్రవరి7: పారామెడికల్ సిబ్బంది, డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ మొదలగు వారిని కాంట్రాక్టు పద్ధతిన నియామకంలో భాగంగా నిర్వహించిన ఇంటర్వ్యూలలో పారదర్శకత లోపించి అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని మరోసారి పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారికి బుధవారం డీవైఎఫ్ఐ నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, నిరుద్యోగ జేఏసీ జిల్లా కన్వీనర్ కొన్న రమేశ్, నిరుద్యోగ అభ్యర్థులు సరోజ, మౌనిక, మహేశ్వరి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

- పత్తి కొనుగోలు చేయాలి

సీసీఐ ద్వారా పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అవిడపు ప్రణయ్‌కుమార్ అన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ ఆదేశాల మేరకు బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతితో కలిసి బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ శాతం వ్యవసాయం పత్తి పంటపై ఆధారపడి ఉంటుందని ఇప్పటివరకు 70 శాతం మంది రైతులు పత్తి పంటను అమ్మినప్పటికీ మిగతా పత్తిని సీసీఐ అధ్వర్యంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ ద్వారా పూర్తిస్థాయిలో పత్తి పంట కొనుగోలు చేసే విధంగా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని రైతులకు మే లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, మండోరే తుకారాం ఉన్నారు.

పట్టు గూళ్ల వేలం

కౌటాల, ఫిబ్రవరి 7: మండలంలోని తలోడి పట్టు పరిశ్రమ పరిధిలో రైతులు పండించిన పట్టు గూళ్ల(కాయల)ను బుధవారం అధికారులు వేలం వేశారు. కర్జెల్లి రేంజి అటవీ ప్రాంతంలోని అంబగట్ట, కాటెపల్లి, ముంజంపల్లి గ్రామ రైతులు అటవీ ప్రాంతంలోని నల్ల మద్ది చెట్లపై ఈ పట్టు గూళ్లను పెంచినట్లు వరంగల్ జేడీఎస్ జీ. అనసూయ తెలిపారు. మొత్తం 182 మంది రైతులు కలిసి 10.62 లక్షల పట్టు గూళ్లను పండించినట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం 5లక్షల గూళ్లను పండించగా ఈ ఏడాది సాగు రెంట్టింపు అయిందన్నారు. రైతుల్లో పట్టు సాగుపై అవగాహన పెంచడంలో అధికారులు విజయం సాధించినట్లు, ఆమె తెలిపారు. ఈ ఏడాది వేలం పాటలో చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హకీంపేట, పోతిరెడ్డి పల్లి కో ఆపరేటివ్‌కు చెందిన వ్యాపారులు వేలంలో పాల్గొని వెయ్యి గూళ్లకు గాను రూ.5,100లకు వ్యాపారులు కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపారు.డీహెచ్ఎస్‌వో ఆసిఫాబాద్ వెంకటేశం, చెన్నూర్ శాస్త్రవేత్త ఎంవీ భగవాన్, చెన్నూర్ ఏడీ (నాన్ టెక్నికల్) డీవీ దయాకర్, చెన్నూర్ సెరికల్చర్ ఏడీ పార్వతి, కాగజ్‌నగర్ హర్టికల్చర్ అధికారిని ఏజె శాంత్రి ప్రియ, వెంకన్న, సెరికల్చర్ అధికారి ఎంబా బయద్దీన్, టీఏలు సోము, వ్యాపారులు, రైతులు ఉన్నారు.

8న ఉమ్మడి జిల్లా సమావేశం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 7 : ఈ నెల 8న నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024 కార్యక్రమంలో భాగంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్ , ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఓటరు జాబితా పరిశీలకులు ప్రభుత్వ సంస్థల ప్రత్యేక కార్యదర్శి భారతి లక్‌పతి నాయక్ అధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 8న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి కుమ్రంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్ , ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

ఐటీడీఏ పీవోకు వినతి

లింగాపూర్,ఫిబ్రవరి 7: మండలానికి కొత్త బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాల మంజూరు చేయాలని ఆయా గిరిజన సంఘాల నాయకులు జాదవ్ రాజశేఖర్, జాదవ్ రామారావు,ఆడె రవీందర్‌లు బుధవారం ఐటీడీఏ కార్యాలయాన్ని సందర్శించి పీవో ఖుష్బు గుప్తకు వినతిపత్రం అందజేశారు. మండలంలో గిరిజన జనాభాను అనుసరించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని గిరిజన బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి పీవో సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ అథ్లెటిక్స్ లెవెల్ కోర్స్‌కు కోచ్ ఎంపిక

ఆసిఫాబాద్, ఫిబ్రవరి7: ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలలో అథ్లెటిక్ శిక్షకుడిగా విధులు నిర్వహిస్తున్న విద్యాసాగర్ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఈనెల 9 నుంచి 15 వరకు జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న ప్రపంచ అథ్లెటిక్స్ లెవెల్-2 కోర్స్‌కు అర్హత సాధించినట్లు గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రపంచంలో ఉన్న అత్యధికమైన టెక్నిక్స్, నేర్చుకుంటానని విద్యాసాగర్ తెలిపారు. లెవెల్ టు శిక్షణకు ఎంపికైన విద్యాసాగర్‌ని ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, ఏటీడీవో క్షేత్రయ్య, జీసీడీఓ శకుంతల, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగాపాణి, జాయింట్ సెక్రటరీ పి వెంకటేశ్వర్‌రెడ్డి, కుమ్రంభీం, మంచిర్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోట్నాక విజయ్, సాంబమూర్తి, సట్లా శంకర్, మారయ్య, గుండం లక్ష్మణ్, హ్యాండ్ బాల్ శిక్షకుడు అరవింద్, ఖోఖో శిక్షకుడు తిరుమల్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు , క్రీడా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నగదుతో బొలెరో డ్రైవర్ పరారీ..

దహెగాం, ఫిబ్రవరి 7: పత్తి కొనుగోలు కోసమని 1 లక్షా 30 వేల రూపాయలతో వచ్చి మార్గమధ్యంలో సమీర్ ఖాన్ అనే డ్రైవరు పరారీ అయినట్లు ఎస్సై సనత్ కుమార్ తెలిపారు. బుధవారం కాగజ్ నగర్‌కు చెందిన అక్రమ్ ఖాన్ అనే వ్యాపారి తన డ్రైవర్ సమీర్ ఖాన్ కు పత్తి కొనుగోలు చేసుకుని రమ్మని డ్రైవర్‌కు నగదు ఇచ్చారు. దహెగాంకు వస్తున్న క్రమంలో బీబ్రా గ్రామ సమీపంలో తనపై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేసి డబ్బులను ఎత్తుకెళ్లారని పత్తి వ్యాపారి అక్రమ్ ఖానుకు ఫోన్ చేసి డ్రైవర్ తెలిపారు. ఈ విషయం స్థానిక పోలీస్‌స్టేషన్లో తెలపాలని వ్యాపారి తను కూడా వస్తున్నానని చెప్పారు. అనంతరం యజమాని పోలీస్‌స్టేషన్‌కు వస్తూ డ్రైవర్‌కు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టుకున్నాడు. పత్తి వ్యాపారి అక్రమ్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుడుంబా రహిత గ్రామాలుగా మారాలి

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 7: ప్రతి గ్రామం గుడుంబా రహిత గ్రామంగా మారాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. మండలంలోని బొంబాయిగూడ పరిధిలోని ఎర్రగుంటలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఒక క్వింటాల్ 50 కిలోల బియ్యాన్ని 10 పేద కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో గుడుంబా, పేకాట, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొమురయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత విద్యనందించాలి

దహెగాం, ఫిబ్రవరి 7 బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కేజీ టు పీజీ విద్యనందించాలని పీఎస్పీఎస్ సభ్యులు నక్క శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల నుంచి గొప్పగా ఎదిగిన అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి వాళ్ల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్, రవీందర్, పవన్ కుమార్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

దహెగాం, ఫిబ్రవరి 7: మండలంలోని అత్తిని గ్రామంలో సఖీ నిర్వాహకులు పవిత్ర, సత్యశీల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలను గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు వంటి ఇబ్బందులు తలెత్తితే సఖీ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మహిళలకు ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 181 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, ఏఎన్ఎం హేమలత, సఖీ సిబ్బంది రఘు, వినయ్, అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.